## ఫార్చునర్,స్కూటీ ఢీ...ఇరువురికి తీవ్ర గాయాలు

**కొడంగల్,సెప్టెంబర్ 14ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణ శివారులో గురువారం ఫార్చునర్,స్కూటీ ఢీకొన్న సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలైన ఘనట చోటుచేసుకుంది.సంఘటనకు సంభందించి హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్ కథనం మేరకు..కర్నాటక రాష్ట్రం గుర్మిట్‌కల్ పరిధిలోని నదులాపురం గ్రామానికి చెందిన మాల గోపాల్,చెన్నప్పలు జీవనోపాధి కోసం గతకొంత కాలంగా హైద్రాబాద్‌లో నివసిస్తున్నారు.ఈ క్రమంలో గురువారం తమ స్వగ్రామమైన నాదులాపురం గ్రామానికి స్కూటీ టీఎస్ 08జేఎస్0413 పై వెళ్తున్నారు.ఈ క్రమంలో కొడంగల్ పట్టణ శివారులోని మిస్టర్ ఛాయ్ హోటల్ నుంచి రివర్స్‌లో వస్తున్న ఫార్చునర్ వాహనం టీఎస్11ఈఎస్6479 రోడ్డుపైకి వస్తు స్కూటీని ఢీకొట్టింది.సంఘటనలో స్కూటీపై వెళ్తున్న మాల గోపాల్,చెన్నప్పలకు తీవ్ర గాయాలైయ్యాయి.స్దానికులు 108 కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు.కాగా మాల గోపాల్ పరిస్దితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్ తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# తెలంగాణలో క్రీడలకు సిఎం పెద్దపీట

-క్రీడాకారులకు భారీగా ప్రోత్సాహకాలు
-గ్రామీణ క్రీడా వికాసంకు 18వేల క్రీడా ప్రాంగణాలు
-దేశానికి పేరు తెచ్చిన తెలంగాణ క్రీడా పాలసీలు
-రాష్ట్ర గనులు,భూగర్భ వనరు శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



బ్యాట్ మెంటన్ అడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

**చేవెళ్ళ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త**

తెలంగాణలో క్రీడలకు సిఎం కెసిఆర్ పెద్దపీట వేసి క్రీడాకారులకు భారీగా ప్రోత్సహకాలను అందిస్తున్నామని రాష్ట్ర గను భూగర్బ వనరు శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు.గురువారం క్రీడాకారిణీ గుత్త జ్వాలా మొయిబానాబాద్ అకాడమిలో అండర్ 15,17 బాల,బాలికల 36వ యోనెక్స్ సన్ రైస్ సబ్ జూనియర్ జాతీయ స్దాయి బ్యాడ్మింటల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర గను భూగర్బ వనరు శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అమలు పరిచే క్రీడా పాలసీలు దేశానికి పెరుతీసుకు వస్తుందన్నారు.దేశంలోనే మహోన్నతంగా తెలంగాణలో క్రీడా పాలసీలను తీసుకువచ్చి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్టంలో 18 వేల గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుదన్నారు. గతంలో పివి సిందు, సానియా మీర్జా లాంటి క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు.మంత్రి కెటిఆర్ సహకారంతో జ్వాలా గుత్త అకాడమి,ఇంతర అకాడమిలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. దేశానికి వన్నెతెచ్చే తెలంగాణ క్రీడా పాలసీ కోసం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అద్యక్షతన కెటిఆర్,సబితారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావులతో కూడిన మంత్రి వర్గ ఉప సంఘం సిఫార్సుల మేరకు మౌలిక సదుపాయాల కల్పన అంశాలను అమలు పరుచుతున్నామన్నారు. పాఠశాల స్దాయి నుండి విద్యార్దులకు క్రీడల పట్ల అసక్తి పెరిగే విధంగా పాఠ్యాంశాలలో భాగం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా కారిణి జ్వాలా గుత్తా, భారత జాతీయ బ్యాట్ మెంటెన్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ బిస్వా, బ్యాట్ మెంటెన్ అసోసియోషన్ కోశాధికారి వంశీ, శాట్ ఎండి లక్ష్మీలతో పాటు దేశంలోని 33 రాష్టాల నుండి 560 మంది క్రీడాకారులు పాల్గోన్నారు.




మొయినాబాద్‌లోని గుత్తాజ్వాలా క్రీడా అకాడమీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గను భూగర్బ వనరు శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

# పరిసరాలు బాగుంటే అందరూ బాగున్నట్లే

## -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కింద ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు సన్మానం చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అందరూ బాగున్నట్లేనని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన సర్పంచులు, పాలక వర్గానికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 కింద జిల్లా స్థాయి అవార్డుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి పని చేసినట్లయితే ప్రజల నుంచి గుర్తింపుతో పాటు గౌరవం పెరుగుతుందన్నారు. మంచి పనులు చేస్తున్నప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి ప్రజలకు మంచి సదుపాయాలు కల్పించే విధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల అభివృద్ధి సమగ్రమైనదిగా ఉండాలని ఆ దిశగా వేగాన్ని తగ్గించకుండా ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు అయినప్పటికీ వాటిపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకునేలా అలాగే వాటిని వాడుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్లపై మురుగునీరు చేరడం వల్ల దోమల వ్యాప్తితో అంటు వ్యాధులు సోకకుండా, దుర్వాసన వెదజల్లకుండా ఉండేందుకు వీలుగా వ్యక్తిగత ఇంకుడు గుంతలు తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. అవసరాల ు బట్టి సామూహిక ఇంకుడు గుంతలను ఏర్పాటుచేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టిక్ ను నిషేధించే దిశగా గ్రామపంచాయతీలు పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 12 గ్రామపంచాయతీలు జిల్లాస్థాయి, పరిగి మండలం రాఘువాపూర్ రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కింద ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నికైన సర్పంచులకు, పాలకవర్గాలకు కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ మండలం పులిమద్ది, ద్యాచారం, మోమిన్ పేట్ మండలం ఎన్కతల, చీమలదరి, కొడంగల్ మండలం రుద్రారం, బంట్వారం మండలం తోర్మామిడి, కుల్కచర్ల మండలం బండి వెనకచర్ల, నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ, దోమ మండలం దాదాపూర్, పూడూరు మండలం మిర్జాపూర్ గ్రామ పంచాయతీలు జిల్లాస్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కింద ఎంపిక కాగా పరిగి మండలం రాఘవపూర్ గ్రామపంచాయతీ రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం అభినంధనీయమని కలెకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ తరుణ్ కుమార్, డిఆర్డిఓ కృష్ణన్, జెడ్పి ఇన్చార్జ్ సీఈవో సుభాషిణి, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ని మార్చండి : ఎంపిపి



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీపీ అనితవిజయ్

**ఆమనగల్లు, సెప్టెంబర్14, ప్రభాతవార్త:**

వచ్చే ఎన్నికలలో కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ ప్రకటించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ఆమనగల్లు ఎంపీపీ అనితవిజయ్ అన్నారు. ప్రజాభిప్రాయం తీసుకోకుండానే అధిష్టానం ప్రజాధరణలేని జైపాల్ యాదవ్ పేరును ప్రకటించడం తప్పుడు నిర్ణయమని ఆమె హితవు పలికారు. ఆమనగల్లు మండల పరిషత్ ఎంపీపీ ఛాంబర్‌లో గురువారం పలువురు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అనిత విజయ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ నియోజకవర్గంలో ప్రజా విశ్వాసం కోల్పోయాడని విమర్శించారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం చేయడం, ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం చెందాడని అనిత ఆరోపించారు. సర్వేలు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని అధిష్టానం నిర్ణయాన్ని మరోసారి పున:పరిశీలన చేయాలని అనిత కోరారు. కల్వకుర్తి అభ్యర్థిని మార్చే వరకు తమ నిరసనలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అవ్వారి శివలింగం, గాజుల శ్రీను, తాళ్ళ రవిందర్, పూసలి పరమేశ్, చుక్క వెంకటయ్య, కృష్ణారెడ్డి, శేఖర్, నరేష్, మెకానిక్ బాబా, ప్రభాకర్, విజయ్‌రాథోడ్, రమేశ్ ఉన్నారు.

## నేడు జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు

### -32పరీక్షా కేంద్రాల ఏర్పాటు : డిఇఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 14, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉపాధ్యాయ అర్హత (టెట్) పరీక్షలు శుక్రవారం జరుగుతున్నట్లు మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. జిల్లాలో 15న శుక్రవారం రెండు సెషన్స్‌గా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం విడతలో పేపర్-1, మధ్యాహ్నం మరో విడతలో పేపర్-2టెట్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పరీక్షలు పేపర్-1కు 7,560మంది అభ్యర్థులు, పేపర్-2కు 5,766మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. మొదటి పేపర్ ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు, రెండవ పేపర్ మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5వరకు పరీక్షలు జరుగనున్నట్లు ఆమె తెలిపారు. ఈ టెట్ పరీక్షల కోసం అన్ని రకాల ఏర్పాట్లను సిద్దం చేసినట్లు వివరించారు. అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని, ఒక నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోనికి అనుమతించటం జరగదన్నారు. పరీక్షలు రాయనున్న అభ్యర్థులు పరీక్షల సమయానికి ముందుగానే పరీక్షల కేంద్రాలకు చేరుకోవాలని, పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ సూచనల మేరకు పూర్తి ఏర్పాట్లు చేశామని మేడ్చల్ డిఇఓ విజయకుమారి తెలిపారు.

## కిషన్‌రెడ్డి అరెస్టను నిరసిస్తూ బిజెపి నేతల ఆందోళన



ఘట్‌కేసర్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి ప్రజాప్రతినిధులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** నిరుద్యోగ సమస్యపై ఉపవాసదీక్ష చేస్తున్న కేంద్ర మంత్రి-బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు కిషన్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఘట్‌కేసర్ లో బిజెపి నాయకులు ఆందోళన నిర్వహించారు. బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుంచి బస్‌టెర్మినల్ మీదుగా తిరిగి చౌరస్తా వరకు రాష్ట్రకార్యవర్గ సభ్యులు-ఎంపిపి సుదర్శన్‌రె డ్డి, రాష్ట్రకార్యవర్గసభ్యురాలు-అంకుశాపూర్ ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపా ల్‌రెడ్డి తో పాటు నాయకులు నిరసన ర్యాలీ జరిపారు. అనంతరం రహదారి పై బైఠాయించి రస్తారోకో చేయగా ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయ ం ఏర్పడింది. దీంతో ఘట్‌కేసర్ ఎస్ఐలు అశోక్, శ్రీకాంత్, శేఖర్‌లు సిబ్బందితో చేరుకొని రోడ్డుపై బైఠాయించిన ఎంపిపితో పాటు నాయకులను అదుపులోకి తీసుకునే ప్రయతాన్ని కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికి వారిని ఎట్టకేలకు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రజాస్వామ్యయు తంగా అనుమతి తీసుకొని ఉపవాసదీక్ష చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడం తగదని ఎంపిపి సుదర శ్నన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రూప్ పరీక్షలలో ప్రశ్నాపత్రాల లీకేజీలు, కుంభకోణాల పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ నిరుద్యోగ, విద్యార్థు ల జీవితాలలో ఆటలాడుకుంటున్నారని, ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, ప్రధాన కార్యదర్శి కొటగిరి ప్రభంజన్‌గౌడ్, ఉపసర్పంచ్ మాయ నరేశ్, వార్డుసభ్యులు బెలే సురేశ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామో దర్‌రెడ్డి, నాయకులు సగ్గు మోహన్ రావు, బసవ రాజుగౌడ్, ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, సురేంద్ర, అనిల్, మహేశ్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జీనోమ్‌వ్యాలీని సందర్శించిన మంత్రులు కెటిఆర్,ఎర్రబెల్లి

### -క్యాన్సర్ మందుల తయారు కేంద్రం ప్రారంభం -ల్యాబొరేటరీ విస్తరణ,భవన నిర్మాణానికి మంత్రి కెటిఆర్ భూమి పూజ



తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీలో ఒలిగో న్యూక్లియోటైడ్స్ క్యాన్సర్ చికిత్స మందుల కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త**

తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీని రాష్ట్ర మంత్రులు కె.టి.రామారావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులు సందర్శించారు. గురువారం శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని తుర్కపల్లి-కొల్తూర్ గ్రామాల మధ్య గల జీనోమ్‌వ్యాలీలో వారు పర్యటించారు. జీనోమ్‌వ్యాలీలో కెమో ఇండియా ఫార్మలేషన్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్‌లో తొలిసారిగ ఒలిగో న్యూక్లియోటైడ్స్ క్యాన్సర్ చికిత్సల మందుల కేంద్రాన్ని మంత్రులు కెటిఆర్,ఎర్రబెల్లిలు విచ్చేసి ప్రారంభించారు. ఆ తరువాత సింజీన్ ఇంటెల్ రీసెర్చ్ లాబోరేటరీ విస్తరణ కోసం భవన నిర్మాణంకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేశారు. తెలంగాణలో కంపెనీలు పెట్టేందుకు ముందుకు వచ్చిన ప్రతినిధులను మంత్రులు అభినందించారు. జీనోమ్‌వ్యాలీలో ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడినట్లు తెలిపారు. బెంగుళూరు కన్నా హైదరాబాద్ (తెలంగాణ) శరవేగంగ అతివేగంగ ఫార్మాలో, పారిశ్రామికంగ అభివృద్ధి చెందుతుందన్నారు. పరిశ్రమల కోసం ధరఖాస్తులు చేసుకున్న 15రోజుల్లోనే అనుమతులు ప్రభుత్వం ఇస్తుందన్నారు. కంపెనీలు పెట్టుకునేందుకు కేరాఫ్ అడ్రస్గ్ హైదరాబాద్ మారుతుందని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. సింజన్ లాబరేటరీస్ విస్తరణకు భవన నిర్మాణంకు మంత్రి కెటిఆర్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సింజీన్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్ ఛైర్‌పర్సన్ కిరణ్‌మంజుందార్‌షా, తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు,వాణిజ్యం,ఐటి శాఖల ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ వైస్‌ఛైర్మన్,ఎండి వెంకట నర్సింహ్మారెడ్డి, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఛీఫ్ ఎక్జిక్యూటీవ్ ఆఫీసర్ శక్తి నాగప్పన్,సింజీన్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేశ్ భల్గత్ పాల్గొన్నారు.



జీనోమ్‌వ్యాలీలోని మందుల తయారు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి, సంబంధితుల దృశ్యం

# కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

### - ఐసీడీఎస్ కార్యాలయానికి తాళం వేసి నిరసనలు



ఐసీడీఎస్ కార్యాలయం ముందు నిరసనలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, నాయకులు.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :**

తమ సమస్యలు పరిష్కారించాలంటూ దీక్షలు, నిరసనలు కొనసాగిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమ్మె గురువారం 4వ రోజుకు చేరుకుంది. షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కార్యాలయానికి తాళం వేసి తమ నిరసనలు తెలియజేస్తున్నారు. అంగన్‌వాడీల సమ్మెకు ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు పలువురు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాలుగు రోజులుగా అంగన్‌వాడీలు సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని, ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు అంగన్‌వాడీలు ఐసీడీఎస్ కార్యాలయానికి తాళం వేసి నిరసనలు తెలియజేస్తున్నారని వారు తెలిపారు. ఎంతో కాలంగా గ్రామీణ స్థాయిలో అంగన్‌వాడీలు తమ సేవలు అందిస్తున్నారని, చాలిచాలని జీతాలతో సతమతమవుతున్నారని ఇకనైనా ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వీడి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన డిమాండ్లను వెంటనే నేరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు, బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.సాయిబాబా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకుడు ఈశ్వర్‌నాయక్, ఏఐటీయూసీ డివిజన్ నాయకుడు బి.నర్సింహ తదితర అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో పన్నుల డబ్బులు దుర్వినియోగం

-రూ.3.13 కోట్లు బిల్‌కలెక్టర్ స్వాహా..సీడీఎంఏ చర్యతో రికవరీ
-మేనేజర్, ఆర్ఓల సస్పెన్షన్..ఇద్దరు కమిషనర్లకు మెమోలు జారీ
-పరారీలో బిల్‌కలెక్టర్ హేమంత్..రికవరీ డబ్బులు ఖాతాలో జమ
-జూలైలో చిట్టాల ఆడిటింగ్‌తో బయటపడ్డ కుంభకోణం
-కమిషనర్ సాబేర్‌అలీ చొరవతో అక్రమాలు వెలుగులోకి
-రెండేళ్లుగా అధికారుల నిర్లక్ష్యం..ఔట్‌సోర్సింగ్ బీసీకి నగదు పనులా..?
-అధికారులు, బిల్‌కలెక్టర్ల అవినీతి, పనితీరుపై సర్వత్రా విమర్శలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్‌లో ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులకు సంబంధించిన డబ్బులు రూ.3.13,03,082లు పురపాలక శాఖ ఖాతాలో జమచేయకుండా బిల్‌కలెక్టర్ స్వాహా చేయగా సీడీఎంఏ చర్యలతో డబ్బులు రికవరీ అయ్యాయి. పన్నుల వసూళ్ల, జమచేసిన చిట్టాల రికార్డులు సక్రమంగా లేకపోవడంతో అనుమానం వచ్చిన మున్సిపల్ కమీషనర్ సాబేర్‌అలీ విచారణ చేశారు. గత జూలైలో ఆయన ఇక్కడ జరిగిన అక్రమ వ్యవహారాన్ని ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేయడంతో సీడీఎంఏ అడిటింగ్ చేయించగా రూ.3.13 కోట్లు దుర్వినియోగం అయినట్లు నిర్దారించారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘంలో బిల్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి హేమంత్‌కుమార్ (45) ప్రజల నుంచి ఆరుగురు బిల్‌కలెక్టర్లు ఆన్‌లైన్ యంత్రాలు, సిఎస్‌సీ కేంద్రం ద్వారా వసూలు చేసిన పన్నుల డబ్బులను ప్రతిరోజు మున్సిపల్‌శాఖ ఖాతాలో జమచేసేవాడు. 2021 ఏప్రిల్ నుంచి హేమంత్ డబ్బులను సక్రమంగా ఖాతాలో జమచేయకపోగా అప్పటి మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, కమీషనర్ వసంతలు పరిశీలన చేయకుండా నిర్లక్ష్ యం చేశారు. గత అక్టోబర్‌లో కమీషనర్ వేమనరెడ్డి, మేనేజర్ అంజిరెడ్డిలు పన్నుల వసూలు, జమకు సంబంధించిన చిట్టాలను తనిఖీ చేసే పని చేపట్టి తర్వాత పట్టించుకోకుండా అలసత్వం ప్రదర్శించారు. దీంతో హేమంత్ ఇష్టానుసారంగా వసూలైన డబ్బులను సొంతానికి వాడుకుంటూ కోట్ల రుపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు. అడిటింగ్, పురపాలక శాఖ అధికారులు విచారణ జరిపి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఈమేరకు రాష్ట్ర పురపాలకశాఖ డైరక్టర్ పమేలాసత్పతి ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రస్తుత మేనేజర్ మర్రి అంజిరెడ్డి, అప్పటి మేనేజర్, ప్రస్తుతం భువనగిరి మున్సిపల్‌లో డిప్యూటేషన్‌పై రెవెన్యూ అధికారిగా పని చేస్తున్న శ్రీధర్‌రెడ్డిలను సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈవ్యవ హారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అప్పటి ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్లు వసంత, వేమనరెడ్డిలకు ఆమె మెమోలను జారీ చేశారు. కాగా మున్సిపల్‌లో రూ.3.13 కోట్లు డబ్బులు స్వాహా కాగా అధికారుల సంబంధిత అధికారులకు నోటీసులలతో హెచ్చరికలు జారీ చేయగా దుర్వినియోగం అయిన డబ్బులు తిరిగి ఘట్‌కేసర్ మున్సిపల్ ఖాతాలో జమచేశారు. ఘట్‌కేసర్‌లోని ఎస్‌బిఐ, ఐసీఐసీఐ, హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకుల్లోని మున్సిపల్ ఖాతాల్లో రికవరీ సొమ్మును బాధ్యులైన అధికారుల ద్వారా డిపాజిట్ చేయించినట్లు తెలుస్తోంది. గతంలో కూడా ఘట్‌కేసర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో కొందరు బిల్‌కలెక్టర్లు వసూలు చేసిన డబ్బులను స్వాహా చేయడం, నకిలీ రశీదులు సృష్టించి పలు అవినీతి, అక్రమాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. కాగా మున్సిపల్ డబ్బులు స్వాహా చేసి నట్లు అభియోగం ఉన్న బిల్‌కలెక్టర్ హేమంత్ ఈనెల 7 నుంచి కనిపించకుండా పోయాడు. జిఎన్ఆర్ రెసిడెన్సీలో నివాసం ఉంటున్న అతను మిస్సింగ్ అయినట్లు భార్య మాధవి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్న ట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు హేమంత్‌కుమార్ కోసం విచా రించినప్పటికి అతని ఆచూకి లభించలేదని సీఐ పేర్కొన్నారు.




ఘట్‌కేసర్ పురపాలకసంఘం కార్యాలయం ( ఇన్‌సెట్‌లో ఇంటిపన్నుల డబ్బులు స్వాహా చేసిన బిల్‌కలెక్టర్ హేమంత్)

## ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం

- కాంగ్రెస్ వ్యూహా కమిటీ సమావేశంలో వీర్లపల్లి శంకర్ వెల్లడి
-స్ట్రాటజీ కమిటీకి హాజరైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



స్ట్రాటజీ సమావేశంలో పలు విషయాలపై చర్చిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వీర్లపల్లి శంకర్, తదితరులు.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని, గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన స్ట్రాటజీ కమిటీ ముఖ్య సమావేశాన్ని గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కమిటీ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా కమిటీ సమావేశానికి షాద్‌నగర్ నుంచి వీర్లపల్లి శంకర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గత కొంత కాలంగా అలుపెరగకుండా పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆయన వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల అదిరింపులకు, బెదిరింపులకు లొంగకుండా పార్టీ ఉన్నతికై కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. కొంత మంది మాత్రమే పార్టీ నుంచి లబ్ధి పొంది స్వలాభం కోసం ఇతర పార్టీలకు వెళ్లారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కంచు కోట అయిన షాద్‌నగర్‌ను హస్తగతం చేసుకోవాడానికి ప్రతి కార్యకర్త కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టినప్పటి నుంచి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో నూతనోత్సహం నిండుకుందని అదే ఉత్సహంతోనే అధిష్టానం ఏ కార్యక్రమాన్ని చేపట్టిన దానిని దిగ్విజయం చేయడంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు సఫలమయ్యారని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేలా కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే అన్ని డిక్లరేషన్‌ల విధివిధానాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఉన్నతికై తదితర విషయాలపై పార్టీ రాష్ట్ర ఇంఛార్జీ మానిక్ రావు ఠాక్రే, పార్లమెంట్ సభ్యుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో ఆయన మాట్లాడారు.

## ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : డిఎంఅండ్‌హెచ్‌ఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 14, ప్రభాతవార్త**

ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, డెంగ్యూ మహామ్మారి బారిన పడకుండ ముందస్తుగ చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన వివిధ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమావేశంను ఆయన నిర్వహించారు. ఆయన జిల్లా వ్యాప్తంగ పిహెచ్‌సి, యుపిహెచ్‌సి ఆరోగ్యకేంద్రాల వారీగ డెంగ్యూ కేసుల తీవ్రత పలు వ్యాధుల కేసుల నమోదుపై ఆయన సమీక్షించారు. ప్రజా ఆరోగ్యం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై ప్రభావితం కాకుండ ఏడెస్ దోమల ప్రదేశాలను తొలగించటానికి క్రిమి వికర్షకాలను ఉపయోగించటం, దోమ కాటును నివారించటానికి వెక్టర్ నియంత్రణ చర్యల పాత్ర వ్యాధి లక్షణాలు తక్షణమే వైద్య సేవలు పొందేలా ప్రజలకు అవగాహణ కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. డెంగ్యూ తీవ్రతను సమర్దవంతంగ నియంత్రించేందుకు ప్రతి వైద్యాధికారి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో,పట్టణాల్లో దోమల నివారణకు తగు చర్యలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా వైద్య సంబంధిత అధికారులు,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల బదిలీలను ప్రత్యేక్ష పద్దతిలో నిర్వహించాలి

**-పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్**



**తలకొండపల్లి సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలో సభ్యత్వ నమోదు వారోత్సవాలు ముగింపు సందర్భంగా తలకొండపల్లి జడ్పిహెచ్ఎస్ ,పడకల్ కేజీబివి పాఠశాలలో సభ్యత్వ నమోదు వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు హాజరైన పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ.... ఎస్‌జిటిలు 2435 మంది ఉపాధ్యాయులు బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారని వీరు వేల ఆప్షన్లు ఎన్నుకోవడం కష్టం కావున ఎస్‌జిటీలకు ఆఫ్‌లైన్ విధానంలోనే కౌన్సిలింగ్ నిర్వహించాలని అలా కాని పక్షంలో దశలవారీగా రోజుకు 300మంది ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ఆన్‌లైన్‌లో నిర్వహించాలని జిల్లాలోని అన్ని క్యాడర్ల ఉపాధ్యాయ ఖాళీలను పూర్తిగా ఆన్‌లైన్ పొందుపరిచిన తర్వాతే వెబ్ ఆప్షన్లు పొందుపరచడానికి అవకాశం ఇవ్వాలని మరియు పిఈటి పండిట్ల పోస్టు కోర్టులో ఉన్న తీకరణ సమస్యను వెంటనే పరిష్కరించి ఈ ప్రమోషన్స్‌తో పాటే వారికి న్యాయం చేయాలని కోరారు.అంతేకాకుండా పిఆర్సి ఫిటెమెంట్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్,మండల కార్యదర్శి కవిత,వెంకటయ్య, ముత్తయ్య, భూపతి నాయక్,మాజీ నాగర్‌కర్నూల్ మండల అధ్యక్షుడు బాలీశ్వర్ పాల్గొన్నారు.

### విద్యార్థి చదువుకు సుంకిరెడ్డి చేయూత



**తలకొండపల్లి సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మీసాల పద్మమ్మ కూతురు రాధిక పై చదువులు చదవడానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతుంది ఈ విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాధికి పై చదువుల కోసం 10వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు.

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చిప్పలపల్లి గ్రామంలో గొర్రెల పంపిణీలో ప్రజాప్రతినిదులు అధికారులు

**కందుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
అనగారిన వర్గాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనిజెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంపిపి మందజ్యోతి పాండులు పేర్కొన్నారు. గురువారం మండల పరిదిలోని చిప్పలపల్లిగ్రామంలో గొల్ల, కురుమలకు ప్రభుత్వం మంజూరి చేసిన గొర్రెలను పంపినీ చేశారు. ఈ సందర్భంగా 27 మంది లబ్దిదారులకు గొర్రెలను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఒక్క యూనిట్ కింద లబ్దిదారులు రూ 43 వేల రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వ వాటాగా రూ 1.75 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. సమైఖ్య రాష్ట్రంలోగొల్ల కురుమలు అన్ని రంగాలలో నిరాదరణకు గురైనారని తెలంగాణ రాష్ట్రం అవిర్భావం ద్వారా సిఎం కేసిఆర్ చేపడుతున్న కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు మేలుచేసేవితా ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలనుప్రజలు సద్వినియోగం చేసుకుని అర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి,సర్పంచ్ బాలకృష్ణ, ఎపిటిసి లలితకుమార్, మాజీ ఎంపిటిసి మహేశ్‌గౌడ్, పి అనంద్, పశువైద్యాధికారి డా రేవతి, తదితరులు పాలొన్నారు.

**ఎస్‌టి సబ్ ప్లాన్ కింద మండలానికి రూ 3.65 కోట్లు మంజూరు**

**కందుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండల పరిదిలోని సార్లరావుల పల్లి, పులిమామిడి, గాజులబుర్జుతాండా,(బేగంపేట్), గుమ్మడవెల్లి తాండ ల పరిదిలో రోడ్ల నిర్మానానికి ఎస్‌టి సబ్ ప్లాన్ కింద రూ 3.65 కోట్ల రూపాలయలుమంజూరు అయినట్లు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి తోకలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. పల్లెల అభివృద్ధి ద్వారానే దేశం అభివృద్ధి సాద్యమని అందుకే కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు.మంత్రి సబితారెడ్డి సమకారంతో కందుకూరు మండలాన్ని అన్ని రంగాలలో అదర్శంగా నిలుపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మహేశ్‌గౌడ్, నాయకులు అనంద్, విఘ్నేశ్వర్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, వెంకటేష్, రామక్రిష్ణ జంగయ్య, మాధవరెడ్డి, కృష్ణ, దేవేందర్‌గౌడ్, పాల్గొన్నారు.

### విజయభేరి వాల్ పోస్టర్ విడుదల చేసిన కౌన్సిలర్

**కొత్తూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల రహస్య ఒప్పందం ఎన్నో సందర్భాల్లో తేటతెల్లమైందని, ఈ రెండు పార్టీలను ప్రజలు నమ్ముకుంటే అధోగతి పాలేనని కొత్తూర్ మున్సిపల్ కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్ విమర్శించారు. తుక్కుగూడలో ఈనెల 17న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న విజయబేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లను కౌన్సిల్ మాదారం నరసింహగౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం నరసింహాగౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలు ప్రకటించబోతుందని, దీంతో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తుక్కుగూడలో జరిగే విజయబేరి సభకు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే లాంటి హేమాహేమీలు రాబోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఒక కొత్త కళ వస్తుందన్నారు. కనివిని ఎరగని తీరిలో జరగబోతున్న కాంగ్రెస్ పార్టీ విజయబేరి మహాసభ నాభూతో నా భవిష్యత్తుగా మారుతాయన్నారు. ఈ దొంగల, దోపిడి ప్రభుత్వాన్ని గద్దె దించి తరిమికొడుతామన్నారు. విజయబేరి సభకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో విజయబేరి సభకు భారీగా తరలిరావాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సోమ్లానాయక్, వెంకటేష్‌ముదిరాజ్, జనార్దన్‌రెడ్డి, పేపర్ యాదయ్య, పరందములుగౌడ్, ఎండీ లతీప్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# 20న సమ్మెకు మున్సిపల్ కార్మిక సంఘం పిలుపు

**ఆమనగల్లు, సెప్టెంబర్14, ప్రభాతవార్త:**
తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆమనగల్లు మున్సిపల్ కార్మిక ససంఘం ఆరోపించింది. తమ హక్కులను సాధించుకునేందుకు ఈనెల 20 నుండి సమ్మెబాట పట్టనున్నట్లు వారు తెలిపారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీసును చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కమీషనర్ శ్యాం సుందర్‌కు అందజేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముందస్తు సమాచారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీతాల పెంపు, ఉద్యోగ భద్రత, ఆరోగ్యభీమా వంటి సదుపాయాలను కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఏళ్ళ తరబడిగా చాలీచాలనీ జీతాలు, సకాలంలో రాని జీతాలతో కుటుంబ పోషణ భారంగా తయారైందని వారు వాపోయారు. తమ కష్టాలను గుర్తించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ కార్మిక సంఘం పిలుపు మేరకు ఈనెల 20నుండి సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ, నల్లబోలు సాయికుమార్,తాళ్ళ శేఖర్, మహబూబ్, పర్వతాలు, షరీఫ్, మనీష, నర్సోజి, ఆజం, శ్రావణ్, రవి, శ్రీధర్, దశరథం, బాలమణి, యాదమ్మ, భారతమ్మ, వెంకటమ్మ, శ్రుతి తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్‌కు సమ్మె నోటీసు అందిస్తున్న మున్సిపల్ కార్మిక సంఘం

# వినాయక నిమజ్జన ఏర్పాట్ల పనులను చేపట్టాలి



ఎదులాబాద్ లక్ష్మినారాయణచెరువును పరిశీలిస్తున్న మల్కాజ్‌గిరి అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీ నరేశ్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వ యంతో చేపట్టాలని మల్కాజ్‌గిరి డీసీపీ వెంకటరమణ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని లక్ష్మీనారాయణ చెరువు (మిని ట్యాంక్ బండ్)ను ఆయన ఏసీపీ నరేశ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. చెరువు కట్టపై నుంచి వినాయక విగ్రహాల ను క్రేన్ ద్వారా చెరువులో నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలకు అవసరమైన ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరమైన చర్యలు, విద్యుత్‌లైట్లు, బారికేడ్లు, పారిశుద్య చర్యలు సమన్వయంతో చేయాలన్నారు. చెరువు వద్ద గజఈతగాళ్లు, అత్యవసర సిబ్బందిని అందుబా టులో పెట్టాలని స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉండి నిమజ్జన ప్రక్రియ సజావుగా పూర్తి చేసేలా అందరూ చొరవ చూపాలని ఆయన కోరారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి, డీఐ వెంకటేశ్వర్లు, తహాశీల్దార్ జి.కృష్ణ, పోచారం మున్సిపల్ కమీషనర్ వేమ నరెడ్డి, సర్పంచ్ కాలేరు సురేశ్, ఆర్అండ్‌బి ఏఇ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శేఖర్, గ్రామకార్యదర్శి నాగేశ్వర్‌రావు, వార్డుసభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్, పంచాయతీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# రూ.4.23 కోట్లతో గ్రంధాలయాల ఆధునీకరణ పనులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లాలో మరిన్ని గ్రామీణ గ్రంధాలయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ శాఖ గ్రంధాలయంలో జరుగుతున్న ఆధునీకరణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. లైబ్రరీలో ఇటీవల రూ.36 లక్షలతో ఆధునీకరణ పనులకు మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేయగా అధికారులు పనులు చేపట్టారు. సంస్థ నుంచి మరో 14 లక్షల రుపాయలు మంజూరు కావడంతో మొత్తం రూ.50 లక్షలతో ఘట్‌కేసర్ లైబ్రరీలో ఫాల్‌సీలింగ్, నూతన విద్యుదీకరణ, గదుల నిర్మాణం తదితర పనులు చేపట్టగా చైర్మన్ దయాకర్‌రెడ్డి వచ్చి పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయర మాట్లాడుతూ అలియాబాద్ లైబ్రరీ రూ.63 లక్షలు, తూంకుంట కోటిరుపాయలు, కీసర రూ.1.10 కోట్లు, శామీర్‌పేట్‌లో 30 లక్షలు, మేడ్చల్ గ్రంధాలయాన్ని రూ.70 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఘట్‌కేసర్ లైబ్రరీలో జిల్లాలోనే మొదటిసారిగా కంప్యూటరీకరణ చేసేందుకు దాతల సహకారం కోరుతున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంటి పన్నులతో పాటు లైబ్రరీ సెస్ ప్రజలు చెల్లిస్తున్నారని అధికారులతో చర్చించి అవసరమైన చోట్ల గ్రంధాలయాల భవనాలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తామని దర్గ దయాకర్‌రెడ్డి పేర్కొన్నారు.



ఘట్‌కేసర్ శాఖ గ్రంధాలయంలో జరుగుతున్న నవీకరణ పనులను పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ దయాకర్‌రెడ్డి

# కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం : మంత్రి మల్లారెడ్డి



బీసీ బందు చెక్కును అందజేస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త ః**
అంతరించిపోతున్న కులవృత్తులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ బీసీ బందును అందజేసి కులవృత్తి దారులను అదుకుంటున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల పెంటేష్, మలిగె నరేష్, అక్కవరం నవీన్ చారి, మేడ్చల్ మున్సిపల్ పరిధి అత్వెల్లి గ్రామానికి చెందిన గోరికర్ చందుకు బీసీ బందు చెక్కులను గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తి దారులకు ప్రోత్సహం లేక ఎన్నో రకాల సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి కష్టాలను గుర్తించిన సీఎం కేసీఆర్ ఆదుకుని ప్రోత్సయించాలని దేశంలో ఎక్కడా లేని విదంగా బీసీ బందు పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఒక్కో లబ్ధిదారినికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కులానికి సంక్షేమ పథకాలు మన ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారీ, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, నాయకులు నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాగ్యరెడ్డి, ఈశ్వరయ్య, రవి కుమార్, శ్రావణ్, రవీందర్, నరేందర్, శైలెందర్, పాండుగుప్త, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డును అందుకున్న కార్యదర్శి భాస్కర్

**-అధికారుల నుంచి అభినందనల వెల్లువ**



మేడ్చల్ జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శి కొరిమెల భాస్కర్, సర్పంచు గణేశ్ రాష్ట్రా స్థాయి అవార్డును రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,ప్రిన్సిపల్‌సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియాల చేతుల మీదుగ అందుకున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 14, ప్రభాతవార్త**
స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ 2023 కార్యక్రమం కింద రాష్ట్ర స్థాయి అవార్డులను మేడ్చల్ జిల్లా నుంచి గ్రామ పంచాయతీ కార్యదర్శి కొరిమెల భాస్కర్, మునీరాబాద్ సర్పంచు గణేశ్‌లు అందుకున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియాల చేతుల మీదుగ మునీరాబాద్ పంచాయతీ కార్యదర్శిగ భాస్కర్, మునీరాబాద్ సర్పంచ్‌గ గణేశ్‌లు రాష్ట్రా స్థాయిలో ఎంపికై స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 అవార్డులను వారి చేతుల మీదుగ అందుకున్నారు. రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకున్న వారిని మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ పలువురు జిల్లా అధికారులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓ కె.పద్మజారాణి, జడ్పీ సిఇఓ దేవసహాయం, డిపిఓ రమణమూర్తి, మేడ్చల్ ఎంపిడిఓ జె.పద్మావతి, ఎంపిఓ బి.రవి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో అవార్డులకు ఎంపికైన గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్, సర్పంచు గణేశ్‌లు సంతోషం వ్యక్తం చేశారు.

## ఓటరు నమోదుపై అవగాహన



ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ త్రిళ్లేశ్వర్ రావు

**మేడ్చల్, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త ః** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గీత జూనియర్ కళాశాలలో గురువారం మున్సిపల్ కమిషనర్ త్రిళ్లేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహ కార్యక్రమాన్ని నిర్వయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని నిజమైన ప్రజా సేవ చేసే నాయకుడిని ఓట ద్వారా ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



మేడ్చల్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త ః**
తెలంగాణ ప్రజలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటు వంచించి మోసం చేస్తున్నదని బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి ఆరోపించాడు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేపట్టిన దీక్షను భగ్నం చేసినందుకు నిరసనగా గురువారం మేడనచల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో అవి అమలు కాక పేద ప్రజలకు బతుకు భారమైందని ఆరోపించాడు. ఉద్యోగాలు లేక ఉపాధి కరువైందని, చదువుకున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వయించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోనం చేస్తున్నదని అన్నాడు. ఉద్యోగాలు కల్పించాలని తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దీక్ష చేస్తే భగ్నం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించాడు. ప్రజలకు ఇచ్చిన హమిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, నాయకులు సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రేమ్‌దాస్, రాజు, శ్రీనాథ్‌రెడ్డి, కృష్ణప్రియ మల్లారెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, శ్రీని వాస్‌గౌడ్, వంశీధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, వంశీ, మహేష్ పాల్గొన్నారు.

### గుండ్లపోచంపల్లి పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం

**మేడ్చల్, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త ః**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఆటలు, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వయించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వయించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయుడు రంగాచారీ మాట్లాడుతూ హిందీ భాషా గొప్పదనాన్ని వివరించి, మాతృభాషతో పాటు దేశ భాషను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపీనాథ్, రవి కుమార్, ప్రేం కుమార్, అనిల్ కుమార్, మోహన్ కుమార్, రాజారావు, ప్రభాకర్, ఫాతిమా, మమత, మధురమ్మ, వేద నాయకి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించాలి

**-ఎస్సై హరిశంకర్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న కడ్తాల్ ఎస్సై హరిశంకర్‌గౌడ్

**కడ్తాల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :**
గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై హరిశంకర్‌గౌడ్ అన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు శాంతి యుతంగా జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణేష్ మండప నిర్వాహకులు విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలు రోడ్డుమీద ఏర్పాటు చేయకూడదన్నారు. గణేష్ మండపాల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తప్పకుండా తెలియజేయాలన్నారు. ప్రతి మండపం వద్ద పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేయాలని, పోలీస్ అధికారులు, బ్లూకోల్ట్స్ సిబ్బంది తరచూ తనిఖీ చేస్తారని అన్నారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే మండప నిర్వాహకులదే పూర్తి బాధ్యత వహించాలన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు పూర్తి బాధ్యతలను నిర్వాహకులు తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, యువజన సంఘం సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరో నిజాం ఈ కెసిఆర్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి, కిరణ్

**షాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ మరో నిజాంలా వ్యవహరిస్తున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు కిరణ అన్నారు. గురువారం షాబాద్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... 9ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదని, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపితే పోలీసులను పెట్టి అక్రమ అరెస్టులు చేయడం సిగ్గు చేటనా న్నరు. సీఎం కేసీఆర్ నిజాం కన్న ఘోరంగా వ్యవహరిస్తున్నాడని, ప్రతిపక్షాలను అణచివేస్తున్నాడన్నారు. నిరుద్యోగులకు భృతి పేరుతో యువతను మోసం చేస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులు గుణపాఠం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో యువమోర్చా జిల్లా కార్యదర్శి మహేందర్, నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, మహేష్, సురేష్‌గౌడ్, వినయ్, మల్లిఖార్జున్, రాకేష్, నరేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజాసంక్షేమం కోసం నారాయన్‌రెడ్డి పరితపించడం హర్షనీయం

**-తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**



మంబాపూర్‌లో చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**
ప్రజాసంక్షేమం కోసం మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి పరితపించడం హర్షనీయమని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో చర్చి పాస్టర్ గృహ నిర్మాణం కోసం మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి రూ. 50 వేల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి కృషిచేస్తున్న వ్యక్తులలో ఎస్.నారాయన్‌రెడ్డి ఒకరని గుర్తుచేశారు. నిరంతరం ప్రజాసంక్షేమం కోసం పరితపించే నాయకుడిగా ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. చర్చి పాస్టర్ గృహ నిర్మాణం కోసం ఎస్.నారాయన్‌రెడ్డి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు తనవంతు సహాకారం అందించేందుకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శ్రావన్, ఖానాపూర్ ఉపసర్పంచ్ బోయిని మల్లప్ప,నాయకులు పల్లె నాగేందర్, ఇబ్రాహీం, సందమోల్ల శ్రీనివాస్, తాడి అంజి, ద్యావరి శివారెడ్డి, మారుతి,యేసు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

**కొత్తూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న, అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్ ముదిరాజ్ తెలిపారు. కొత్తూర్ పురపాలక పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణమాసం చివరి రోజు సందర భంగా వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైందన్నారు. ఏది లోపించిన బ్రతకగలమని కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేమన్నారు. దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని మన పెద్దలు చెప్పుతుంటారన్నారు. మనిషి ఆశకు అంతులేదని, అదుపు అంతకన్నా ఉండదని, ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా... ఎంత ఇచ్చిన కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుందన్నారు. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్న వారు ఇంక చాలు అవి చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చిన దానం తీసుకున్న వారిని మనం సంతృప్తిపర్చలేకపోవచ్చు కానీ అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్న వారిని పూర్తిగా సంతృప్తి పర్చవచ్చును అని తెలిపారు. త్రేతాయుగం, ద్వాపరయుగాల్లో యజ్ఞయాగాలు తపస్సుల ద్వారా మనుషులు మోక్షం పొందారన్నారు. కలియుగంలో ధానధర్మాలు, దేవుని నామస్మరణ మొదలైన వాటిద్వారా సులభతరమైన మోక్షమార్గాన్ని పొందుతున్నారన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కౌన్సిలర్

## బిసిలు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి

**-జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు అశోక్ గౌడ్**

**నందిగామ సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
వెనకబడిన బీసిల హక్కుల సాధన కోసం ఏకం కావాలని రంగారెడ్డి జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు మద్దూరి అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు.మద్దూరి ట్రస్ట్ నేతృత్వంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామన్నారు....ఈ సందర్భంగా బీసిల సంక్షేమ విషయంపై మాట్లాడుతూ.... ఆర్థిక ,సామాజిక రాజకీయ రంగాలలో వెనకబడిన బిసిలందరికి వెంటనే 10లక్షలు బిసి బంధు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిసిలలో చాలా వెనకబడిన వారు నిరుద్యోగులు ఉన్నారని వెంటనే వారిని ప్రభుత్వం గుర్తించి బిసి బంధును వర్తింపజేయాలని కోరారు.బిసిల సమస్యలన్ని పరిష్కరం కావాలంటే ఖచ్చితంగా బహుజనులందరికి రాజ్యాధికారం రావాలని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసిలు కలిసి రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.మహాత్మ జ్యోతిరావు పూలే,అంబేద్కర్‌ల ఆలోచన విధానంతో ముందుకు వెళ్దామని అన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

**-మూడోరోజు కొనసాగిన ఎమ్మార్పిఎస్ నిరాహార దీక్ష**



నందిగామలో మూడోరోజు దీక్ష చేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**నందిగామ సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
29 ఎళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్న పాలకులు హామీలు ఇవ్వడమే తప్పా చట్టబద్ధత కల్పించడం లేదని ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జ్ కొంగర లక్ష్మయ్య విచారం వ్యక్తం చేశారు.ఈ సారి పార్లమెంట్ సమావేశాలోనైన ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ బిల్లుకు మద్దతునిస్తామని తెలిపిన బిజెపి పార్టీ కేంద్రంలో 10ఎళ్లుగా అధికారంలో ఉన్నదని అయినా నేటికి ఈ అంశంపై ఎనాడు చిత్తశుద్ధితో వ్యవహారించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రిలే నిరాహార దీక్షల ఎమ్మార్పీ సీనియర్ నాయకుడు శ్రావణ్ కుమార్,సంగీగూడెం శ్రీను, మామిళ్లపల్లి బాలయ్య,మహేందర్, ఎస్.శేఖర్,బి.యాదయ్య, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన వడ్ల కమలమ్మ మరణించడంతో సర్పంచ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక వెయ్యి కలిపి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ 3వేల రూపాయలు మొత్తం 4వేల ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, వార్డు మెంబర్ తౌటి బుజ్జయ్య,మాజీ వార్డు మెంబర్ కాలూరి నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

**గట్టుఇప్పలపల్లి గ్రామంలో :** మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన జంగయ్య అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలను అందజేశారు.అదే విధంగా 5 రోజుల క్రితం మరణించిన ఆలూరి పుల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎదుల రాజు,అనంత రాములు,ప్రశాంత్ రెడ్డి,గురువయ్య,కాణుగుల మల్లేష్,కోల అశోక్,జోలం విజేందర్,బొంబాయి, రాజు,మహేష్, వెంకటయ్య,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఆర్టిసీ బస్సు పాసులు అందజేత



**శంషాబాద్ సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు బస్సు పాసులను మేకల సత్యనారాయణ ముదిరాజ్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందజేశారు.శంషాబాద్ ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు మేకల సత్యనారాయణ కుమారులు మేకల పవన్ కుమార్,మేకల బాలకృష్ణ పాఠశాల విద్యార్థులు 300 మందికి అందజేశారు.మేకల సత్యనారాయణ పౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశంతో విద్యార్థులు ప్రతిరోజు ప్రయాణించేందుకు వీలుగా బస్సు పాసులను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిపో మేనేజర్ శ్రీనాథ్ ,శంషాబాద్ కంట్రోలర్ ప్రేమలత,మల్లేష్,పవిత్ర సాగర్,రోహిత్,పాల్గొన్నారు.

## విజయభేరి మోగిద్దాం

**-తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందాం**

**-డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి**

**కడ్తాల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :**
రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మకి అండగా నిలబడదాం అని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన కాంగ్రెస్ నాయకుతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17న ఆదివారం జరగబోయే తుక్కుగూడ విజయభేరి సభలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంనరగెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మకు మనం అండగా ఉండాలన్నారు. రైతన్నలకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి పేదవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు. నిరుద్యోగులకు ఏకకాలంలో ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. నిరుద్యోగులకు 4 వేల భృతి అందిస్తామని అన్నారు. రైతన్నలకు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. రేపు జరగబోయే విజయభేరి సభను విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకొని వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో నాయ కులు చేగూరి వెంకటేష్, జహంగీర్ బాబా, లక్ష్మయ్య, రామచందర్ నాయక్, మల్లేశ్‌గౌడ్, యాదయ్యగౌడ్, సత్యంయాదవ్, మంకిశ్రీ ను, బోసురవి, భానుకిణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, టిల్లు రమేష్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



మంచాల మండలంలో కెసిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు



తలకొండపల్లిలో కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు



జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబోమ్మ దహనం చేస్తున్న బిజెపి నాయకులు



నిరసన తెలుపుతున్న శ్రీవర్ధన్‌రెడ్డిని, బీజేపీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

# కిషన్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం

**ఇబ్రహీంపట్నం మండలంలో...**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవవార్త:** నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇవ్వాలని ఉపవాస దీక్ష చేస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామకమని బిజెపి పార్టీ మంచాల మండల ఇంచార్జి పాండాల జంగయ్య అన్నారు.అక్రమ అరెస్టులకు నిరసనగా మంచాల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్ట బొమ్మను దగ్ధం చేయడం జరిగింది.కార్యక్రమంలో మాజి వైస్ఎంపిపి దన్నెబాషయ్య,మండల అధ్యక్షులు గొవర్ధనాచారి,రాష్ట్ర నాయకులు మారమోని శ్రీశైలం,దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్,రాజు,రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

**బిజెపి మంచాల మండల ఇంచార్జిగా పాండాల జంగయ్య నియామకం**

బిజెపి పార్టీ మంచాల మండల ఇంచార్జిగా ఆరుట్ల గ్రామ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి నాయామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టినందకు జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

**తలకొండపల్లి మండలంలో ..**

**తలకొండపల్లి సెప్టెంబర్14,ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిసాన్ రెడ్డి నిరుద్యోగుల కోసం చేసిన దీక్షను భగ్నం చేసి అక్రమ అరెస్టు చేసినందుకు గురువారం తలకొండపల్లి మండలంలో బిజెవైఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు హాజరె నేతలతో కలిసి కెసిఆర్ దిష్టబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ...నిజం నిరంకుశ పాలను తలపించే విధంగా కెసిఆర్ పాలన ఉందని నిరుద్యోగులకు రావాలసిన నిరుద్యోగ భృతి,ఉద్యోగాలు ఇవ్వడంలో కెసిఆర్ పూర్తి విఫలమైయ్యారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,శేఖర్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్,నరేష్,బాల గౌడ్,నరేష్ గౌడ్,బాబి ,పద్మ గణేష్ ముదిరాజ్,విజేందర్,సతీష్,బిజెవైఎం కో కన్వీనర్ మల్లేష్,మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి ,లక్ష్మీ నరసింహ,దినేష్, అవినష్, మధు,రాజు,సురేష్,రాజ్ కుమార్,మధుకర్,పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 14,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను బీజెపి నాయకులు దహానం చేశారు.కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేస్తున్న దీక్షను భగ్నం చేసినందుకు నిరసనగా ముఖ్యమంత్రి దిష్టిబోమ్మ దహానం చేసినట్లు బిజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తామని నిరోద్యోగులను మోసం చేస్తున్నారని ఆయన పెర్కోన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యల సాధన కోసం బీజెపి ఎల్లప్పుడు ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి, ఉప సర్పంచ్ అనిల్‌కుమార్, సురేష్, మురళి, కృష్ణయ్య, హారీష్, వెంకటేష్, నరేష్: బీమయ్య, రాజ్‌కుమార్, రాంచంద్రయ్య పాల్గొనారు.

**మొయినాబాద్ మండలంలో...**

**మొయినాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి దీక్షను బగ్నం చేస్తు ప్రభుత్వ చేసిన అక్రమ అరెస్టుకు నిరసనగా మొయినాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు మధుసుదన్‌రెడ్డి, నాయకులు కేసిఆర్ దిష్టిబోమ్మను దగ్ధం చేస్తు నిరసన తెలిపారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమయిందని తెలిపారు, ఈ కార్యాక్రమంలో రాష్ట్ర కార్యావర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ మొంబర్ చన్‌వెల్లి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు జగ్గారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యాదర్శి నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు అత్తాపూరం శ్రీనివాస్ గౌడ్, బంటు జ్ఞానేశ్వర్, వెంకటేష్ గౌడ్, ఎర్ర బిక్షపతి, మండల ఉపాధ్యాక్షుడు రాజు, ప్రధాన కార్యాదర్శి రాజుగౌడ్, పట్లోళ్ళ ప్రభాకర్ రెడ్డి, యాదవ్‌రెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్, సినయర్ నాయకులు వీరారెడ్డి, జగదీష్ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ ముధిరాజ్, రవిందర్ రెడ్డి, గూడుర్ రవిందర్, శివకుమార్ తధితరులు పాల్గోన్నారు,

**యాచారంలో మండలంలో...**

**యాచారం, సెప్టెబంబర్ 14 ప్రభాతవార్త :** నిరుద్యోగ భృతి కోసం హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద 24 గంటల ఉపవాస దీక్ష చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి దీక్ష భగ్నం చేయడాన్ని నిరసిస్తూ గురువారం యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు విక్రమ్, బిజెపి సీనియర్ నాయకులు మస్కు అబ్బయ్య, సంతోష్, బొడ్డు భాషగుప్తా, ఉపాధ్యక్షులు పత్తి రాజు, విష్ణురెడ్డి, గౌర లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, కార్యదర్శి గొరిగె హరికృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గడ్డం దయాకర్, బిజెవైఎం ప్రథధాన కార్యదర్శి సంగెం శ్రీనాథ్, కార్యదర్శి బన్నే శివ, పాండు, జంపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్ పట్టణంలో...**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :** నిరుద్యోగుల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు నిరసనగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చేపట్టిన దీక్షను బుధవారం పోలీసులు అర్ధరాత్రి భగ్నం చేయడంతో షాద్‌నగర్ బీజేపీ సీనియర్ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు షాద్‌నగర్‌లో గురువారం రాస్తారోకోలు, నిరసనలు చేపట్టారు. పట్టణ ముఖ్యకూడలీలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యకూడలీలో నిరసనలు తెలుపుతున్న బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టులు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... గత తొమ్మిదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీచేయలేదని, నిరుద్యోగుల పట్ల ప్రుత్వం కక్ష్యపూరితంగా వ్యవహారిస్తుందని ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ సీనీయర్ నాయకుడు కక్కునూరు వెంకటేష్ గుప్త, పాతపల్లి కృష్ణరెడ్డి, మురళీ వంశీకృష్ణ, ఎంకనోళ్ల వెంకటేష్,, ముకుందాం, దోడల వెంకటేష్, పిట్టల సురేష్, భరత్, సాయిగౌడ్, గట్టొజు విజయ్‌కుమార్, గద్దలి శ్రీనాథ్, శివప్రసాద్‌గౌడ్, నందీప్, శ్రీహరీగౌడ్, రాజురామ కృష్ణ, ప్రశాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డిక్లరేషన్ ఓ మాయ

**-అన్నివర్గాల ప్రజల చూపు..బిఆర్ఎస్ వైపు**

**-కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మొద్దు**

**-చేగూరు సింగిల్ విండో చైర్మన్ అశోక్**



చాకలిధని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీ వద్ద మాట్లాడుతున్న చెగూరు సింగిల్ విండో ఛైర్మన్ అశోక్,తదితరులు

**నందిగామ సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాత సిఎం కెసిఆర్ నాయకత్వంపై నమ్మకంతో యువత,మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ వైపు అడుగులు వేస్తున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత ,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్ తెలిపారు.గురువారం నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండాలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మొద్దని ,కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్ ఓ మాయ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయినందుకు దేశవ్యాప్తంగా ఆ పార్టీ తిరస్కరణకు గురైందని స్పష్టం చేశారు.రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన 9ఏళ్లలో ఎన్నో అభివృద్ధి -సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా రూపు దిద్దుకుందన్నారు.ఎల్లవేళల నియోజకవర్గం అభివృద్దిని కాంక్షించే ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఒక బిసి బిడ్డగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని కితాబిచ్చారు.ఏ ఊరులోకి వెళ్లిన ఏ గడప తట్టిన బిఆర్ఎస్ సంక్షేమ పథకం అందని ఇళ్లు లేదని అన్నారు.రైతు బంధు,రైతుబీమా,ఆసరా ఫించన్,కెసిఆర్ కిట్ ,కళ్యాణ లక్ష్మి,షాదీముబారాక్,దళితబంధు,ఆరోగ్య లక్ష్మి,కంటి వెలుగు,హరితహారం ,డబుల్ బెడ్ రూం ఇళ్లు,గొర్రెల పంపిణీ మన ఊరు మనబడి ,చేనేత భీమా పథకం,గ్రామజ్యోతి వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించిన ఘనత ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కే దక్కుతుందన్నారు.రాబోయే ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజవర్గం గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్పంచ్ చంద్రారెడ్డి,నాయకులు నవాబ్‌పేట శ్రీను గౌడ్,వీర్లపల్లి రజనీకాంత్ గౌడ్,తదితరులున్నారు.

## అమ్మా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపు



విష్ణు అన్న రాఖీ కార్యక్రమంలో చీర ఇచ్చి కాళ్లు మొక్కుతున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**నందిగామ సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
అమ్మా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపు అంటూ బిజెపి నియోజకవర్గం నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తనదైన శైలిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తూ కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకుంటున్నారు.గురువారం విష్ణు అన్న రాఖీ కానుక కార్యక్రమంలో భాగంగా మండలంలోని అప్పరెడ్డి గూడ,సంఘిగూడ,పిట్టెల గూడ గ్రామాలలో పర్యటించి సుమారు 15వందల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చెగు సుధాకర్,శ్రీనివాస్,శ్యాంసుందర్ రెడ్డి,భాను,సత్యం,నాగేష్,రాజు,గణేష్,చందు,నర్సింహ్మా గౌడ్,బండి రవీందర్,అశోక్, బండి కృష్ణయ్య,సంపత్,శివ,చెన్నయ్య,ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## ఒకే కుటంబంలో ఇద్దరు మృతి

**-ఆర్థిక సహాయం అందించిన శాబాద్ దర్శన్**



**మొయినాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
ఒకే కుటుంబంలో అనారోగ్యంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గరువారం నక్కలపల్లి గ్రామానికి చెందిన మంగళారం చెంద్రమ్మ, మంగళారం లక్ష్మి అనే ఇద్దరు మహిళలు అనారోగ్యకారణాల వల్ల మృతి చెందారు, ఇట్టి విషయం తెలుసుకున్న చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు శాబాద్ దర్శన్ వారి గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళ్ళు అర్పించారు, వారి కుటుంబాల సభ్యులకు భరోసా నిస్తు, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా శాబాద్ దర్శన్ మాట్లాడుతూ పోరాడి సాధించిన తెలంగాణలో అనారోగ్యాలు క్షీణించి మరణించడం ఇది ప్రభుత్వాని చేతగాని తనమని అన్నారు. మండలానికి ఒక వంద పడకల అసుపత్రి ఉసే ఎత్తని కేసిఆర్, పేదరికం వెంటాడుతున్న పేదలు అనారోగ్యానికి గురైతే అర్ధిక స్తోమత లేక తనువును చాలిస్తున్నారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్యానికి పెద్దపీటవేస్తామన్నారు, ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు తధితరులు పాల్గోన్నారు.

## యాచారంలో రోడ్డు ప్రమాదం

**యాచారం, సెప్టెబంబర్ 14 ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాడుగుల మండలం కొలుకులపల్లి గ్రామానికి చెందిన పడాల మల్లయ్య(45) రోడ్డు దాటుతుండగా లారీ వేగంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమ్మితం పద్మావతి వైద్య శాలకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నానక్‌నగర్ ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక



ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక దృశ్యం

**యాచారం, సెప్టెబంబర్ 14 ప్రభాతవార్త**
యాచారం మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి మూలి మహేష్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని నానక్‌నగర్ ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కందుకూరి కొండల్, ఉపాధ్యక్షులుగా ఎంజాల జంగయ్య, కార్యదర్శిగా తాండ్ర పెద్దయ్య, కోశాధికారిగా మంద శేఖర్, సహాయ కార్యదర్శి తంతుక రమేష్, ప్రధాన కార్యదర్శి దంతుక జంగయ్య, ప్రచార కార్యదర్శిగా దంతుక భాస్కర్, పబ్లిక్ సెక్రటరీ జనరల్ దంతుక శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ తాండ్ర మధు, సలహాదారులు పార సురేష్, తాండ్ర చిన్న, తంగెళ్ల మహేందర్, చిన్న మహేందర్, కట్టెల కృష్ణ, దంతుక భానుచందర్ ఉన్నారు.

## నందివనపర్తిలో 25 హెచ్‌పి ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



ఫోటో: ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న శేఖర్‌రెడ్డి

**యాచారం, సెప్టెబంబర్ 14 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామపంచాయితీ పరిధిలోని 9వ వార్డు సభ్యులు తెలగమళ్ల అనిత రవీందర్ విన్నపం మేరకు గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ స్పందించి మంజూరు చేయించిన 25 హెచ్‌పి ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శాంతయ్య, అలెగ్జాండర్, రవీందర్, రాజేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారమే ధ్యేయంగా పనిచేద్దాం



నియామక పత్రాన్ని అందుకుంటున్న పీసరి అనితాసురేందర్‌రెడ్డి

**షాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
తెలంగాణలో అధికారమే ధ్యేయంగా పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో షాబాద్ మండలం ఏట్లఎర్రవల్లి గ్రామ సర్పంచ్ పీసరి అనితా సురేందర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షురాలిగా నియమించి అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదాలక్ష్మి, షాబాద్ మండల అధ్యక్షురాలు అశ్విని తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డును అందుకున్న నేదునూరు గ్రామపంచాయతీ



స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్ అవార్డును మంత్రి ఎర్రబెల్లి చేతుల మీదుగా అందుకున్న సర్పంచ్ రామక్రిష్ణారెడ్డి

**కందుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్ 2023 కింద రాష్ట్ర స్థాయిలో నేదునూరు గ్రామ పంచాయతీ ఎంపిక కావడం ఆనందంగా ఉన్నదని పెద్దలు, ప్రజల సహకారం ద్వారానే సాధ్యమైందని నేదునూరు సర్పంచ్ కె రామక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ టిఎస్ఐఆర్‌డి లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో పంచాయతీ రాజ్, మరియు మిషన్ భగీరథ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్ 2023 రాష్ట్ర స్థాయిలో జిల్లానుండి కందుకూరు మండలం నేదునూరు గ్రామ పంచాయతీ ఎంపిక కావడం ఆనందంగా ఉన్నదని గ్రామ పంచాయతీసర్పంచ్‌గా ప్రజలు ఇచ్చిన అవకాశం ద్వారా గత నాలుగున్నర సంవ్సరాల కాలంగా గ్రామాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాలను అధికారుల ప్రజల సహకారం పంచాయతీ కార్యదర్శి కృషి తో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇది మరువలేనిదని ఇలాంటి అవార్డులు బాద్యతలను పెంచుతాయని ఇది స్ఫూర్తి దాయకమని సర్పంచ్ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో గ్రామీణాభి వృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డైరెక్టర్ హనుమంత్‌రావు, సిఈఒ దిలీప్‌కుమార్, డిఆర్‌డిఓపిడి ప్రభాకర్, ఎంపిడిఓ వెంకట్‌రాముఉ, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### పోస్టల్ మేళాను విజయవంతం చేయండి : ఎస్పిఎం మార్కండేయ

**కందుకూరు, జెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
15 వ తేదీ శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం అవరణలో జరిగే డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో బాగంగా జరిగే పోస్టల్ మెగా మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కందుకూరు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఎస్పిఎం మార్కండేయ కోరారు. కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ అయిన పోస్టాఫీసు ద్వారా ఎన్నో ప్రజోపయోగ్యమైన పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆ పథకాలను ప్రజలకు మరింత చేరువలోకి తీసుకువెల్లి ప్రజలకు ఉపయోగ పడేలా చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెగా మేళా ద్వారా నూతన ఆధార్ కార్డుల జారీ, పాన్‌కార్డుల జారీ, పాస్‌పోర్టుజారీ, మరియు రూ 399 రూపాయలు చెల్లిస్తే రూ 1000000 (పదిలక్షల) రూపాయల విలువచేసే ప్రమాదభీమావంటి సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచడం వాటిపైన ప్రజలలో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలనుచేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని అయన సూచించారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటిసి దశరథ్‌నాయక్

**కడ్తాల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :**
కడ్తాల మండలం, ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన ఈర్లపల్లి కుమార్ బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను కడ్తాల జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, రైతు కో ఆర్డినేటర్ జోగువీరయ్య, ఎంపిటిసిలు బొప్పిడి గోపాల్, మంజుల చంద్రమౌళి, సర్పంచ్ సులోచన సాయిలు, నాయకులు మహేష్, సాయి, మల్లేష్, శ్రీకాంత్, సతీష్, ప్రశాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్

**యాచారం, సెప్టెబంబర్ 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మంథన్‌గౌరెల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రమావత్ ద్వాలి ఇటీవల కుక్కల దాడిలో ప్రమాదానికి గురై మెరుగైన చికిత్స నిమిత్తం మ్యాక్స్‌క్యూర్ హాస్పిటల్‌లో చేరారు. హాస్పిటల్ ఖర్చు రూ. 1.80 లక్షలు కావడంతో స్పందించిన ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్ హాస్పిటల్ యాజమాన్యంతో చర్చించి రూ. 65 వేలు చెల్లించే విధంగా ఒప్పందం అంగీకరించారు. ఈ క్రమంలో రూ. 50 వేలు దాతల నుండి విరాళాల రూపంలో సేకరించి హాస్పిటల్‌లో చెల్లించారు.కార్యక్రమంలో దాతలు శీలం మధుకర్‌రెడ్డి, శీలం గోపినాథ్‌రెడ్డి, సపావత్ మధుకర్‌నాయక్, కడారి యాదయ్య, కొర్ర శంకర్, కొర్ర రవి,రమావత్ జవహర్‌లాల్, చందర్‌నాయక్, గణేష్ నాయక్,కానుక యాదయ్య, పూజ రమేష్, సునీత రవీందర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, రమావత్ సంతోష్, రమావత్ హరిసింగ్, సపావత్ రాంజీ, రమావత్ సురేష్, రమావత్ కిరణ్, సుపావత్ సుమన్,కరంటోతు గణేష్, రమావత్ కిషన్,బాణావత్ కిట్టు,రమావత్ రాజేష్, కొర్ర నర్సింగ్, ఎస్. లక్ష్మణ్, నందు, పఠాన్ అఖిల్‌ఖాన్ పాల్గొన్నారు.



బాధితుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్

## తాండూరులో విత్తన గణపతుల పంపిణీ



**తాండూరు టౌన్ సెప్టెంబర్14,ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త ఎంపి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన గణపతులను రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ....పర్యావరణ నష్టాన్ని తగ్గించాలనే ఉద్దేశంతోనే విత్తన గణపతుల పంపిణీకి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ముందకు వచ్చిందని ఆయన తెలిపారు. ప్రజలు వీలైనంత వరకు మట్టీ ప్రతిమలను కొలిచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయం మేరకు ఆ విత్తనాలతో కూడిన మట్టి గణేషులను పంపిణీ చేస్తునట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి, ఐవిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ ,ఐజేయూ జిల్లా ప్రెసిడెంట్ సీనియరన జర్నిలిస్ట్ శ్రీనివాస్ చారి, సీనియర్ జర్నలిస్టులు శేట్టి రవి శంకర్, లింగేష్, బీమ్ సేన్, మోహన్ గౌడ్, ప్రిన్సిపాల్ గణేష్, వెంకటేష్, పర్యాద రామకృష్ణ ,మిస్కిన్ శంకర్, తాండూరు రజక సంఘం నాయకులు రమేష్ రవి, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు బాలరాజు, నరేందర్, వీరశైవ సమాజం నాయకులు వాలి శ్రావణ్, కోటం శంకర్, కుర్వ సంఘం నాయకులు బాలు, నర్సింలు, ఎన్ఎస్పీ ట్రస్ట్ సభ్యులు భాను ప్రసాద్, కుర్వ బాలు, సచిన్, శ్రీశైలం, హరీష్, విజయ్, నరేష్ గౌడ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి పేదలకు వరం : ఉప్పరి మహేందర్



తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న తాండూర్ ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి

**కోట్‌పల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త;**
కల్యాణలక్ష్మి పేదలకు వరంలాంటిదని కోట్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. గురువారం నాడు తాండూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఫైలెట్ రోహిత్ రెడ్డి చేతుల మీదిగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల ు కోట్‌పల్లి మండలానికి చెందిన 6 మందికి అందజేశారు. ఈసందర్బంగా అయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు కొండంత ఆసరాగా నిలుస్తున్నారన్నారు. మహిళ సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కుతుందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పతంగి పాండు, లింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, కోట్‌పల్లి ఎంపిటిసి మహేష్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, దినేష్, సర్దార్‌ఖాన్, లబ్ధిదారులకు పాల్గొన్నారు.

## హరితహారం చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
అవుశాపూర్ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కమ్యూనిటీ హాలు వద్ద హరితహారంలో నాటిన చెట్లను తొలగించడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాలు వద్ద మంత్రి మల్లారెడ్డి వర్గీయులు షెడ్డు నిర్మాణం పేరిట పెరిగిన చెట్లను తొలగించడం ఎంతవరకు సబబుయని స్థానికులు వాపోతున్నారు. చెట్లను తొలగించకుండా షెడ్డు నిర్మాణం చేయాల్సి ఉండగా ఏపుగా పెరిగిన చెట్లను ఇష్టానుసారం తొలగించినట్లు పేర్కొంటున్నారు. మంత్రి తన స్వంత నిధులతో షెడ్డు నిర్మాణం చేపట్టడాన్ని స్వాగతిస్తునే నాటిన మొక్కలను తొలగించడం సరికాదని అంటున్నారు. ఈ విషయమై సంబధిత అధికారులు స్పందించి హరితహారంలో నాటిన చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## చంద్రబాబు నాయుడుపై బనాయించిన అక్రమ కేసును ఎత్తివేయాలి

### -బిసి సెల్ ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్

**శంషాబాద్ సెప్టెంబర్14,ప్రభాతవార్త :** ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని శంషాబాద్ మండలం టిడిపి బీసి సెల్ ఉపాధ్యక్షుడు పులిజాల సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. సైబరాబాద్ నిర్మాత చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతల వ్యవహరిస్తున్నాడని జైల్లో పెట్టడం ఆరోపించారు. చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేసి భేషరతుగా విడుదల చేయాలని సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడు జగన్మోహన్ రెడ్డి నీతి నిజాయితీకి మారుపేరైన చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. జగ్మనోహన్ రెడ్డి బుడదగుంటలో మునిగిపోయి అందరికీ దానిని అంటించాలని చూస్తున్నారని ఇది రాజకీయ నాయకుడి లక్షణం కాదని స్పష్టం చేశారు. జైల్లో ఉండాల్సిన జగన్ మోహన్ రెడ్డి రాజ్యమేలుతో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రతిపక్షాలను అణిచివేయడం కోసం పోలీసు వ్యవస్థను బానిసల్లాగా ఉపయోగించుకుంటున్నారని సుధాకర్ గౌడ్ ఆరోపించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని అన్నారు.

## రుద్రారం సర్పంచ్‌కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు

**కొడంగల్, సెప్టెంబర్ 14ప్రభాతవార్త :** కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ వెంకటలక్ష్మీ స్వచ్ఛ సర్వేక్షన్ ఆవార్డు అందుకుంది. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమె జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతులమీదుగా అవార్డును అందుకుంది. గ్రామంలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలతో పాటు అనేక స్వచ్ఛ సేవా కార్యక్రమాలు చేపట్టడంతో జిల్లా అధికారులు స్వచ్ఛ సర్వేక్షన్ ఆవార్డును అందించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కృష్ణన్, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ రాములు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. కాగా రుద్రారం గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలకు తగిన అరుదైన గౌరవం దక్కటం హర్షణీయమని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, పకీరప్పలతో పాటు గ్రామస్థులు పేర్కొన్నారు.



కలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందుకుంటున్న సర్పంచ్

# చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి పుష్పలీల?

### -అధికార పార్టీని ఢీకొట్టే అభ్యర్థి కోసం కాంగ్రెస్ పార్టీ వేట..

**చేవెళ్ళ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**
చేవెళ్ల నియోజవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. గతంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాష్ట్ర వ్యాప్తంగా అధికారంను తీసుకువచ్చిన చరిత్ర చేవెళ్ల నియోజకవర్గం గలదు. చేవెళ్ల నియోజకవర్గంలో అధికార పార్టీ అభ్యర్థిని డీ కోట్టే అభ్యర్థి కోసం కాంగ్రేస్ పార్టీ వేట మొదలు పెట్టినట్లు తెలిసింది. చేవెళ్ళ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు స్థానిక నాయకులైన సున్నపు వసంతం, బీంభరత్, షాబాద్ దర్శన్, దేశమోళ్ల అంజనేయులు, సిద్దేశ్వర్‌లు పోటీ పడుతున్నారు. చేవెళ్లలో విజయం సాధించాలంటే గెలుపు కోసం కాంగ్రేస్ పార్టీకి గెలుపు గుర్రం కోసం సర్వేలు చేస్తున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు మాజీ మంత్రి కోండ్రు పుష్పలీల అసక్తిగా ఉన్నట్లు తెలిసింది. రానున్న ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుండి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి పుష్పలీలకు అవకాశం ఇవ్వనున్నట్లు విశ్వాసనీయంగా తెలిసింది. పార్టీ అధిష్టానం మాజీ మంత్రి పుష్పలీలను ప్రకటించేందుకు పావులు కదుపుతున్నట్లు తెలిసింది. స్థానిక నాయకులతో మంతాలు చేసి అభ్యర్ది ఎంపికపై తుదినిర్ణయం తీసుకోనుంది. చేవెళ్ల టికెట్ మాజీ మంత్రి పుష్పలీలకు ఇస్తే పరిస్థితి ఏలాం ఉంటుందని, కాంగ్రేస్ పార్టీ అదిష్టానం కసరత్తులు చేస్తుంది. చేవెళ్ల టికెట్‌ను లోకల్ నాయకులకు కాదని ఇతర ప్రాంతాలకు చేందిన నాయకులకు పార్టీ అధిష్టానం ప్రకటిస్తే పార్టీ అభ్యర్దికి సహకరించేదిలేదని టికెట్‌ను అశిస్తున్న నేతలు బహిరంగంగా ప్రకటించారు. మాజీ మంత్రి పుష్పలీలకు చేవెళ్ల నుండి టికెట్‌ను ఇవ్వాలని కాంగ్రేస్ పార్టీనే అలోచనలో ఉంది. చేవెళ్ల ప్రాంతంతో మాజీ మంత్రి పుష్పలీలకు ఏలాంటి సంబంధాలున్నాయన్న కోణంలో కాంగ్రేస్ పార్టీ సర్వే చేయిస్తుంది. చేవెళ్ళ నియోజకవర్గంలో పాగ వేసిన ఏమ్మెల్యే కాలే యాదయ్యను డీ కోట్టాలంటే అదే సామాజీక వర్గం నుండి బలమైన నాయకురాలు కావాలని కాంగ్రేస్ పార్టీ అధిష్టానం వేట మొదలు పెంట్టింది. చేవెళ్ల నియోజకవర్గంకు మాజీ మంత్రి పుష్పలీలకు పరిచయాలు ఉండంతో పాటు టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డితో కూడ మంచి సంబందాలున్నాయని తెలిసింది.

# ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షకు నియమించబడిన డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ అధికారులతో పరీక్షల ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. వికారాబాద్ జిల్లాలో ఈ నెల 15 న నిర్వహించ ు్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఏలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోవద్దని, ఇందుకుగా ు విధులకు నియమించబడిన ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతతో పని చేయాల్సిందిగా తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రానికి వెళ్లి అక్కడ ఏర్పాట్లను పరిశీలించు కోవాలన్నారు. ముఖ్యంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్ తదితర ప్రాథమిక సౌకర్యాలను ఆదేశించారు. పరీక్ష నిర్వహించనున్న ఈ నెల 15 న నిర్దేశించిన సమయానికి ముందే అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు అందరూ విధులకు రిపోర్ట్ చేయాలని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు ఎలాంటి ఎల్రక్టానిక్ వస్తువులను తీసుకు రాకూడదని, వారికి సంబంధించిన సామాన్లు భద్రపరచుకునేందుకు పరీక్ష కేంద్రం ముందు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రూట్ అధికారులు వారి రూట్లకు సంబంధించి వారికి కేటాయించబడిన పరీక్ష కేంద్రాలు వారికి ఇవ్వవలసిన పరీక్ష సామాగ్రి తదితరాలన్ని ముందే అంచనా వేసుకొని ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష సందర్భంగా పరీక్షలను నిర్వహిస్తున్న విద్యాసంస్థలకు ఈనెల 15వ తేదీన సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష నిర్వహించే రోజు ఆయా విద్యా సంస్థల సిబ్బంది తప్ప ఇతరులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన సూచనలను తూ.చా తప్పకుండా పాటించాలని, అన్ని విషయాల పట్ల రూట్ అధికారులు, డిపార్ట్మెంటల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షకు జిల్లాలో 25 కేంద్రాలు ఏర్పాటు చేయగా, పేపర్ -1 కు 5765 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, మధ్యాహ్నం నిర్వహించ ు్న పేపర్ 2 - పరీక్షకు 3846 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, మొత్తం 9611 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

# కాలె యాదయ్య గెలుపునకు కృషి చేద్దాం

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
రానున్న శాసనసభ ఎన్నికల్లో చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అధిష్టానం ప్రస్తుత ఎమ్మెల్యే కాలే యాదయ్యకు టికెట్ కేటాయించినందున అందరం కలిసి ఆయన గెలుపునకు కృషి చేద్దామని నియోజకవర్గం బిఆర్ఎస్ నేతలు పార్టీ కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. గురువారం నాడిక్కడ మణి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల, మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు తదితరులు మాట్లాడుతూ అంతా కలిసి కాలే యాదయ్య గెలుపునకు కృషి చేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య కొందరితో మాట్లాడకపోవడంతో పార్టీలో ఉంటూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయనను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం గెలుపు కోసం గతంలో తామంతా కృషి చేశామని గుర్తు చేశారు. ఈనాడు పార్టీలో ఉంటూ కాలే యాదయ్యను విమర్శించడం విచారకరమని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామాలు మున్సిపాలిటీల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. యాదయ్య పనితనం చూసి కెసిఆర్ మూడోసారి చేవెళ్ల టిక్కెట్ ఆయనకే కేటాయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, మిర్జాగూడ సర్పంచ్ గౌండ్ల రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కావలి గోపాల్, ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌడిచర్ల వెంకటేష్, మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, శంకర్‌పల్లి పిఏసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, మాజీ చైర్మన్ రాజు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, జనవాడ ఎంపిటిసి నాగేందర్, పరివేద ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, మహారాజ్‌పేట్ సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి, కౌన్సిలర్లు చంద్రమౌళి, అశోక్, కోఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, మెహమద్, నాయకులు ప్రవీణ్‌కుమార్, జూలకంటి రామ్‌రెడ్డి, చేకూర్త గోపాల్‌రెడ్డి, బొల్లారం వెంకటరెడ్డి, బి.మధు, మున్సిపల్ యూత్ అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి, మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గౌడిచెర్ల నరసింహ, సోషల్ మీడియా అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు

## బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు...ఒకరి మృతి

### -కొల్తూర్-అనంతారం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదం
### - న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన

**శామీర్‌పేట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త**
కొల్తూర్-అనంతారం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొల్తూర్ శివారులో వైజంక్షన్ రోడ్డు వద్ద బైక్‌ను ఆర్టీసి బస్సు ఢీకొనటంతో బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కకక్కడే మృతిచెందారు. గురువారం ఉదయం 6గంటల సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం యాదాద్రి-భువనగిరి జిల్లా బొమ్మలరామారాం మండలంలోని బోయిన్‌పల్లి(తండ) గ్రామానికి చెందిన కేతావత్ రాములు (47) గురువారం ఉదయం బోయినిపల్లి తండ గ్రామం నుంచి శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామానికి పనిమీద బైక్‌పై ఉదయం బయలు దేరినట్లు తెలిపారు. అయితే మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్‌శివారు అనంతారం వెళ్లే వైజంక్షన్ రోడ్డు చేరువలోకి చేరుకోగానే ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు వేగంగ వస్తూ బైక్‌ను ఢీకొనటంతో కేతావత్ రాములు అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అయితే హకీంపేట్ ఆర్టీసి డిపోకు చెందిన ఆర్టీసి బస్సు ఎపి21జెడ్246 నెంబరు గలది సికింద్రాబాద్ నుంచి కొల్తూర్, అనంతారం గ్రామాల మీదుగ నారాయణపూర్‌కు బస్సు వెళ్తుండగ ప్రమాదం జరిగిందన్నారు. బైక్ నెంబరు ఎపి28బిఎస్5048గల దానిపై రాములు బైక్‌పై తుర్కపల్లికి వెళ్తుండగ మార్గమధ్య కొల్తూర్ శివారులో వైజంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగి తలకు తీవ్ర గాయంతో పాటు ఎడమ కాలుకు గాయం అయి తీవ్రంగ అయి రక్తస్రావనం మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటన తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులు చేరుకుని కలతచెందారు. రోడ్డు ప్రమాద సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుని భార్య కేతావత్ సుజాత ఫిర్యాదు మేరకు తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో ఆ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**..బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన సంబంధీకులు..**



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించిన సంబంధితులు,బాధితుల దృశ్యం

యాదాద్రి-భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని బోయినపల్లి తండ గ్రామానికి చెందిన కేతావత్ రాములు మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం కొల్తూర్-అనంతారం గ్రామాల మధ్య గల వైజంక్షన్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో ఆ గ్రామానికి చెందిన వారు, బాధిత కుటుంబ సభ్యులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ సంఘటన స్థలం వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. హకీంపేట్ ఆర్టీసి డిపోకు చెందిన ఆర్టీసి బస్సు అతివేగంగ వస్తూ బైక్‌ను ఢీకొనటం వల్లనే రాములు అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. హకీంపేట్ ఆర్టీసి డిపో అధికారులు రావాలంటూ న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో హకీంపేట్ ఆర్టీసి డిపో అధికారులు వచ్చి గ్రామానికి చెందినవారితో, బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడి ఆర్టీసి నుంచి న్యాయం చేస్తామని హామీ ఇవ్వటంతో వారు ఆందోళన విరమించారు. ఆ తరువాత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాములు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గాంధీ హాస్పిటల్ మార్చ్యురికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటన ఉదయం జరగటంతో అందరిని ఆందోళనకు గురిచేసింది.

## బోగస్ ఓటర్లపై దృష్టి సారించాలి .!

### -బిజెపి పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్

**తాండూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో బోగస్ ఓటర్లపై అధికారులు దృష్టి సారించాలని, ఓటర్ల జాబితాను సవరించాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ కోరారు. గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. తాండూరు కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో ఇక్కడ కర్ణాటక ప్రాంతానికి సబంధించి ఓట్లు ఎక్కువగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని అన్నారు. అదేవిదంగా తాండూరు పట్టణంలో ఓటర్ల జాబితా గందరగోళంగా ఉందని.. పలు వార్డులలో ఒక కుటుంబానికి సంబంధించి ఓట్లు వేరే వేరే పోలింగ్ బూత్‌లలో ఉన్నాయని దీంతో ఆయా కుటుంబసభ్యులు ఇబ్బందులకు గురైతున్నారని తెలిపారు. ఓటరు జాబితాను వెంటనే సవరించాలని కోరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు సవరణలో భాగంగా ప్రభుత్వం ఇంటింటికి సర్వే చేపట్టి ఒక కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై గతంలో అఖిలపక్ష సమావేశాల్లో పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ నేటికీ చాలా వార్డులలో ఈ సమస్య ఎదుర్కొంటున్నారని తెలిపారు. గందరగోళంగా పోలింగ్ బూత్‌లో కేటాయింపుతో ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని, ప్రజలు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోలేక పోతారని అన్నారు. ఈ విషయంపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్పందించి వెంటనే బోగస్ ఓటర్లను తొలగించాలని, ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## టీపీసీసీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శిగా వాహెద్

**వికారాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎం.ఎ.వాహెద్‌ను నియమిస్తూ టీపీసీసీ మైనార్టీసెల్ చైర్మన్ షేక్ అబ్దుల్లా సోహైల్ నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వాహెద్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి ఇచ్చేందుకు కృషి చేసిన పెద్దలకు ధన్యవాధాలు తెలిపారు.

## పరిగిలో బిజెపి నిరసన



**పరిగి సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
బుధవారం ఇందిరపార్క్ దగ్గర ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని 24గంటల ఉపవాస దీక్ష చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి దీక్ష బగ్నం చేసినందుకు నిరసనగా గురువారం పరిగి పట్టణ కేంద్రంలో బిజెపి పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ...నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు నిరుద్యోగ భృతి అందజేయాలని అలాగే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నేర్చవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య, రాష్ట్ర నాయకులు గిరి ముని శ్రీనివాస్, ఏవి రాములు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి, పరిగి నియోజకవర్గ నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి బాలకృష్ణ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రాము యాదవ్, పరిగి పట్టణ అధ్యక్షుడు శ్రీశైలం, పరిగి మండల అధ్యక్షుడు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అత్యంత విలువైంది

### - పీపుల్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యానంద్




ఓటు హక్కుపై పోస్టర్ పేయింటింగ్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**తాండూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**
ఓటు హక్కు అత్యంత విలువైందని పీపుల్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యానంద్ అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. గురువారం పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు ప్రాధాన్యతపై సాంఘిక ప్రదర్శనలు, పాటల పోటీలు, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యానంద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతపై వివరించారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని తెలిపారు. సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాలంటే ఓటు వజ్రాయుధమని అన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతి విద్యార్థి, యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఓటు హక్కు ప్రాధాన్యతపై పోస్టర్ పేయింటింగ్‌ను ప్రదర్శిస్తున్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవీందర్‌రెడ్డి, నాగేశ్వరచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### -మున్సిపల్ కమిషనర్‌కు ఎంఆర్పీఎస్ నాయకుల వినతి



మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు

**కొడంగల్, సెప్టెంబర్ 14ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంఆర్పీఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.సోమశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని కలిసి కాలనీలో నెలకొన్న నీటి సమస్యపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గాంధీనగర్‌కాలనీలో గతకొంతకాలంగా నీటి సమస్య నెలకొనడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని కమీషనర్‌కు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎం ఆర్పీఎస్ నాయకులు బి.కృష్ణంరాజు, దస్తగిరి, బాల్‌రాజ్, హర్ష, వెంకటయ్య తదితరులున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో వరంగల్ జాతీయ రహదారిపై ఆపార్టీ నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఉపవాస దీక్షను భగ్నంచేసినందుకు నిరసనగా రాస్తారోకో చేసి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు అన్నోజిగూడలో వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా నిరుద్యోగ యువత నిరసన దీక్ష చేపట్టిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ కార్యకర్తల రాస్తారోకో సందర్భంగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. బీజేపీ నాయకులు సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జాతీయ నాయకులు ఎన్. బిక్కునాయక్, అచ్చిని నర్సింహ, మెట్టు నర్సింహ రెడ్డి, రాజా రమేశ్, సత్యనారాయణ, వీరా రెడ్డి, శివనాయక్, అజయ్, గుండె నరేశ్ పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఉచిత పరికరాల పంపిణీ

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్14, ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా కేంద్రంలో బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు గురువారం ట్రై సైకిల్, ఇయరింగ్ బర్డ్స్ ఉచిత పరికరాలను క్యాంపు ద్వార కో ఆర్డినేటర్ రజిని కుమారి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎచ్ఎం గోపాల్, ప్రత్యేక ఉపాధ్యాయులు రామ్ శ్రీనివాస్, బాబు ,వేణుగోపాల్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశాంస పత్రాల అందజేత



సర్పంచ్‌ను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి.

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్14, ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, డిఆర్‌డిఓ కృష్ణన్ బొంరాస్‌పేట్ మండలం చౌదర్‌పల్లి గ్రామం, దోమ మండలంలోని దాదాపూర్ గ్రామం హరితహారం, స్వచ్ఛత, పరిశుభ్రతతోపాటు అనేక అంశాలలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నిక కావడంతో గ్రామసర్పంచ్‌లు కృష్ణ, వెంకటమ్మ, ఎంపీటీసి నారాయణరెడ్డిని సన్మానించి ప్రశాంసపత్రంను వారికి అందించడం జరిగింది. తమ గ్రామపంచాయతీలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

## ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు

**కొడంగల్, సెప్టెంబర్ 14ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 16,19,20,21 తేదిల్లో ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి కె.రాంరెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కొడంగల్‌లో వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కొడంగల్, బొంరాస్‌పేట్, దుద్యాల్, దౌల్తాబాద్ మండలాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 11-14 సంవత్సరాల్లోపు విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్14, ప్రభాతవార్త ః** ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల అవరణలో మండల విద్యాధికారి రాంరెడ్డి అధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన ఉపాధ్యాయులలో కేశవులు, రామయ్య, సారాబాయి, అనురాధ ఉన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు, ప్రశంస పత్రాలను అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవివి నాయకులు రవీందర్‌గౌడ్, గౌరారం గోపాల్, బాకారం చంద్రశేఖర్, అనిల్‌కుమార్, అనిత, శ్రీహరి రెడ్డి, పాపిరెడ్డి, శశిధర్, అలీముద్దీన్, అంజురాథోడ్, శ్రీప్రియ, లక్ష్మి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యాధికారి రాంరెడ్డి.